

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్


REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com



జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 2 | సంచిక : 90 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : 05 - 12 - 2023 | పేజీలు : 4


## సాయుధ బలగాల్లో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచుతాం : మోదీ

ముంబయి: సాయుధ బలగాల్లో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు కట్టుబడి ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. నేడు భారత్ భారీ లక్ష్యాలను నిర్దేశించుకుంటోందన్న ఆయన.. వాటిని సాధించేందుకు వనరులన్నింటినీ సమర్థమంతంగా వాడుకుంటోందన్నారు. నౌకాదళ దినోత్సవం సందర్భంగా మహారాష్ట్రలోని సింధుదుర్గ్‌లో జిల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. 'సాయుధ బలగాల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచడంపై దృష్టి సారిస్తున్నాం. భారత సంస్కృతికి అనుగుణంగా నౌకాదళంలో ర్యాంకుల పేర్లు మార్చుతున్నాం. నేడు భారత్ భారీ లక్ష్యాలను నిర్దేశించుకుంటోంది. వాటిని సాధించేందుకు ఉన్న అన్ని వనరులను సమర్థమంతంగా వినియోగించుకుంటోంది. ఎన్నో ఘన విజయాల చరిత్ర మనది. యావత్ ప్రపంచం నేడు భారత్‌ను విశ్వమిత్రగా చూస్తోంది' అని అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పోర్టు ఆధారిత అభివృద్ధికి భారత్ భారీ మద్దతు ఇస్తోందన్న ఆయన.. మర్చెంట్ షిప్పింగ్‌ను కూడా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో మహాసముద్రాల వనరులను విరివిగా వాడుకునే దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముందు రాజ్‌కోట్ కోటలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించారు.



### 2024 విజయానికి సంకేతం : రాజ్‌నాథ్

పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మూడు చోట్ల భాజపా విజయం సాధించడం అద్భుతమైన విషయమని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో స్పష్టమైన మెజార్టీతో భాజపా కేంద్రంలో అధికారంలో కొనసాగుతుందనడానికి ఇదో సంకేతమన్నారు. పార్లమెంటు కాంప్లెక్స్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన.. కేంద్రంలో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనలో దేశం ఉన్నట్లు కనిపిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

## ఏపీ రాజధాని అమరావతే.. మరోసారి స్పష్టం చేసిన కేంద్రం



దిల్లీ: ఏపీ రాజధాని అమరావతే అని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఈ మేరకు రాజ్యసభలో కేంద్ర పట్టణాభివృద్ధి సహాయమంత్రి కౌశల్‌కుమార్ రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలకు మాస్టర్ ప్లాన్‌లు ఉన్నాయని స్పష్టం చేశారు. వీటిని కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదించినట్లు వెల్లడించారు. అమరావతికి సైతం మాస్టర్ ప్లాన్ ఉందన్నఆయన.. దీనిని సైతం కేంద్రం ఆమోదించినట్లు తెలిపారు.

## తీవ్ర తుఫాను ముంచుకొస్తోంది... ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలి



ఏపీపై మిగ్జామ్ తుపాను తీవ్ర ప్రభావం చూపించబోతోందని వాతావరణ శాఖ హెచ్చరికలు కూడా జారీ చేసిందని, ప్రభుత్వ యంత్రాంగం సహాయక చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జనసేనాని పవన్ కల్యాణ్ కోరారు. తీవ్ర తుపాను ముంచుకొస్తోందని, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు ఇది తీవ్ర తుపాను అని రెడ్ అలర్ట్ కూడా ఇచ్చారని, అందువల్ల తీర ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావం ఉండే ప్రాంతాల్లోని ప్రజలకు అవసరమైన సహాయక చర్యల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు పాలుపంచుకోవాలని... ఆహారం, ఔషధాలు వంటి అత్యవసర వస్తువులు అందించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో తుపాను నష్టాన్ని అంచనా వేయాలని కూడా పార్టీ నేతలకు సూచిస్తున్నట్టు తెలిపారు. ఇది పంటలు చేతికి వచ్చే సమయం అని, పంటలు నష్టపోయే అవకాశాలు ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తులు మిగిల్చే నష్టాలతో రైతాంగం కుదేలైపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్ట పరిహారం లెక్కించడంలో మానవతా దృక్పథంతో అధికారులు వ్యవహరించాలని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు.

## తుపాను.. గంటకు 14కి.మీ వేగంతో ముందుకు..



అమరావతి: మిగ్‌జాం తుపాను (Cyclone Michaung) గంటకు 14కి.మీ వేగంతో ముందుకు కదులుతున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపాను బంగాళాఖాతంలో వాయవ్య దిశగా కదులుతున్నట్లు వెల్లడించింది. చెన్నైకి 130కి.మీ, నెల్లూరుకు 220కి.మీ. బాపట్లకు 330కి.మీ, మచిలీపట్నానికి 350కి.మీ దూరంలో కేంద్రీకృతమైనట్లు తెలిపింది. నేడు కోస్తా తీరానికి సమాంతరంగా పయనించనున్న తుపాను.. మంగళవారం మధ్యాహ్నం నాటికి తీవ్ర తుపానుగా మారి నెల్లూరు-మచిలీపట్నం మధ్య తీరం దాటనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని సూచించింది. తుపాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరుతో పాటు తిరుపతి జిల్లాలో వర్షం కురుస్తోంది. పలుచోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి. వర్షంతో ఆయా ప్రాంతాల్లో చలి ప్రభావం పెరిగింది. బాపట్ల సహా పలు తీరప్రాంతాల్లో సముద్రం అల్లకల్లోలంగా మారింది. తుపాను తీవ్రత దృష్ట్యా జిల్లాల్లో అధికారులకు సెలవులను రద్దు చేశారు. మిగ్‌జాం తుపాను నేపథ్యంలో పలు జిల్లాల్లో పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. విశాఖపట్నంతో పాటు కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు జిల్లాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ఇచ్చారు. విద్యార్థుల రక్షణ దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు విశాఖ జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు కూడా తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని డీఈవోకు ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటిస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు.

## 'మిగ్‌జాం' ఎఫెక్ట్.. ఇళ్లు దెబ్బతింటే రూ.10 వేలు : సీఎం జగన్



అమరావతి : బంగాళాఖాతంలో తీవ్ర తుఫానుగా 'మిగ్‌జాం (Michaung Cyclone)' బలపడింది. ఈ నేపథ్యంలో తుపాను ప్రభావిత ప్రాంతాల కలెక్టర్లతో సీఎం జగన్ (CM Jagan) వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సహాయక చర్యలపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఎస్పీలు, కలెక్టర్లకు ఇది ఒక సవాలు లాంటిదని, ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర పనుల కోసం జిల్లాకు రూ.2 కోట్లు విడుదల చేయాలని కలెక్టర్లకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అండగా నిలబడాలని అధికారులకు జగన్ సూచించారు. పంట కోయని చోట్ల అలాగే ఉంచేలా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే కోసినట్లయితే ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఆదివారం ఒక్కరోజే 97 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఇప్పటి వరకు 6.5 లక్షల టన్నుల ధాన్యాన్ని భద్రపరిచామని అధికారులు సీఎంకి వివరించారు. వర్షాలకు ఇళ్లు, గుడిసెలు దెబ్బతింటే రూ.10 వేలు ఆర్థిక సాయం అందించాలని సీఎం ఆదేశించారు. తుపాను తగ్గిన తర్వాత పంట నష్టం అంచనాలు రూపొందించి పరిహారం ఇవ్వాలని సూచించారు. తుపాను ప్రభావం తగ్గిన తర్వాత వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని జగన్ తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వేగంగా తరలించాలని, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సేవలను వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామ సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థను సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. క్యాంపుల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా బాధితులకు సదుపాయాలు కల్పించాలని, క్యాంప్‌లకు వచ్చిన వారికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి, కుటుంబానికికైతే రూ.2,500 చొప్పున ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు బియ్యం సహా కూరగాయలు, సరకులు అందించాలని అధికారులకు జగన్ దిశానిర్దేశం చేశారు.

## శ్రీవారి మెట్టు మార్గంలో భక్తుల రాకపోకలు నిలిపివేత

తిరుమల : మిగ్‌జాం తుపాను (Cyclone Michaung)కారణంగా తిరుమలలోని పర్యాటక ప్రదేశాల సందర్శనను తితిదే అధికారులు తాత్కాలికంగా రద్దు చేశారు. దీంతో పాటు శ్రీవారి మెట్టు మార్గంలోనూ భక్తుల రాకపోకలను నిలిపివేశారు. తుపాను ప్రభావంతో ఇప్పటికే తిరుపతి, తిరుమల పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. దీంతో పాపవినాశన రోడ్డులోని జాపాలి ఆలయం, ఆకాశగంగ తదితర ప్రదేశాల సందర్శనకు వెళ్లే భక్తులను నిలిపివేశారు. ఈ మార్గంలో రాకపోకలను పూర్తిగా మూసివేశారు. భారీగా చెట్లు పడటం.. ఎడతెరిపిలేని వర్షం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తితిదే అధికారులు తెలిపారు.



## తెలంగాణలో ఎన్నికల కోడ్ ఎత్తివేత




దిల్లీ: తెలంగాణలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఎత్తివేసింది. ఎన్నికల ప్రక్రియ ముగియడంతో తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లోనూ ఎన్నికల కోడ్‌ను ఈసీ ఎత్తివేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్ 9న షెడ్యూల్ వెలువడిన సంగతి తెలిసిందే. నవంబర్ 3న ఎన్నికల ప్రకటన జారీ కాగా, 10వ తేదీ వరకు నామపత్రాలను స్వీకరించారు. 13న నామపత్రాల పరిశీలన, 15న ఉప సంహరణ తర్వాత 30న పోలింగ్ జరిగింది. డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు నిర్వహించారు. ఫలితాలు వెలువడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎత్తివేస్తున్నట్లు ఈసీ ప్రకటించింది. ఎత్తివేత తక్షణమే అమల్లోకి వస్తుందని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

## పోలవరం ప్రాజెక్టుకు ఏపీ ప్రభుత్వం నిధులు కోరింది: కేంద్రం



దిల్లీ: పోలవరం ప్రాజెక్టుకు ఏపీ ప్రభుత్వం నిధులు కోరిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. 41.15 మీటర్ల ఎత్తు వరకు తొలిదశ నిర్మాణం పూర్తికి నిధులు కోరిందని జలశక్తిశాఖ పేర్కొంది. రాజ్యసభలో తెదేపా ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ ప్రశ్నకు కేంద్ర జలశక్తిశాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ టుడు ఈ మేరకు లిఖితపూర్వక జవాబిచ్చారు. జూన్ 5న రూ.17,144 కోట్లు, ఆగస్టు 2న రూ.19,517 కోట్లు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం కోరింది. సవరించిన అంచనాల మేరకు రూ.19,517 కోట్లు నిధులు కోరిందని కేంద్రమంత్రి తెలిపారు. బ్యాలెన్స్ హెడ్‌వర్క్స్ కోసం రూ.10,022 కోట్లు, ఎడమ ప్రధాన కాలువ బ్యాలెన్స్ పనులకు రూ.1,225 కోట్లు, కుడి ప్రధాన కాలువ బ్యాలెన్స్ పనులకు రూ.412 కోట్లు, భూసేకరణ, పునరావాస పనులకు రూ.7,856 కోట్లు కోరినట్లు కేంద్రమంత్రి టుడు తెలిపారు. సవరించిన అంచనాల ప్రతిపాదనలను పరిశీలన చేసి కేంద్రానికి పంపాలని జలశక్తి మంత్రిత్వ శాఖ అధికారులను ఆదేశించినట్లు మంత్రి పేర్కొన్నారు. సవరించిన అంచనాలను పరిశీలించి, నివేదిక ఇస్తామని జలశక్తిశాఖ తెలిపింది. నివేదిక ఇచ్చేందుకు రివైజ్డ్ కాస్ట్ కమిటీ ఏర్పాటు చేశామని జలశక్తిశాఖ పేర్కొంది.

## జీవితం - వి "చిత్రం"




## ఈరోజు పంచాంగం వేళలు

తేదీ : 05 డిసెంబర్ 2023
తిథి : బహుళ అష్టమి (రా 0.40 వరకు )
నక్షత్రం : మఖ ( తె 0.37 వరకు )
బ్రహ్మముహూర్తం : తె 5.01 నుండి తె 5.49 వరకు
రాహుకాలం : మ 2.52 నుండి 4.15 వరకు
యమగండం : ఉ 9.22 నుండి 10.44 వరకు
వర్జ్య కాలం : ఉ 9.37 మ 11.39 వరకు

## ఈరోజు నమాజ్ వేళలు

తేదీ : 05 డిసెంబర్ 2023
ఫజర్ : 5.12 ఉదయం
సూర్యోదయం : 6.27 ఉదయం
జొహార్ : 12:05 మధ్యాహ్నం
అసర్ : 3.18 సాయంత్రం
మఘ్రిబ్ : 5.42 సాయంత్రం
ఇష : 6.58 సాయంత్రం







# కరవు మండలాల ప్రకటనలోనూ కక్కుర్తే!

## ఎడిటోరియల్

* మూత పడుతున్న పాఠశాలలు
* సర్కారు స్కూళ్లకు దూరమవుతున్న పిల్లలు
* ప్రైవేటు బాట పడుతున్న విద్యార్థులు
* పాఠశాల విద్యలో సమస్యల తిష్ఠ
* రెండేళ్లలో 5.61 లక్షల మంది విద్యార్థుల తగ్గుదల
* వైకాపా అనాలోచిత నిర్ణయాలే కారణం

**ఉన్న ఊళ్లో బడి లేకపోతే?**
**ఒక వేళ ఉన్నా దూరమైపోతే?**
**బడికి వెళ్లినా బోధకుడు లేకపోతే?**
**చదువు సర్వనాశనం అవుతుంది!**
**రాష్ట్రంలో జగన్ పాలనలో అచ్చంగా ఇదే జరుగుతోంది.**
**ప్రభుత్వ అనాలోచిత కార్యాలు, అనుచిత నిర్ణయాలు, నిధులు మిగుల్చుకోవాలనే కక్కుర్తి కార్యకలాపాలు, నిర్లక్ష్య తీరుతెన్నులు.... మొత్తానికి కారణాలేమైతేనేం, రాష్ట్రంలో అనేక చోట్ల సర్కారు చదువులు చట్టుబండలయ్యాయి. వెరశి విద్యావ్యవస్థకు వినాశ కాలం దాపురించింది.**
**ఒక్కసారి ఈ గణాంకాలు చూస్తే చాలు... ఇంకేమీ చెప్పక్కరలేదు.**

* రెండేళ్లలో 5.61 లక్షల మంది విద్యార్థులు సర్కారు బడుల నుంచి వలస పోయారు!
* 1952 పాఠశాలలు మూతపడ్డయి!
* 7,752 టీచర్ పోస్టులు రద్దయ్యాయి!
* 1365 ఎయిడెడ్ స్కూళ్లు మూతబడ్డాయి!
* 9,602 పాఠశాలలు ఒకే టీచర్‌తో నడుస్తున్నాయి!
* 18,520 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి!

ఈ అంకెలు చాలవా, విద్యావ్యవస్థ సంకట స్థితిలో పడిందని చెప్పడానికి? పరిస్థితి ఇంతగా దిగజారడానికి కారణాలేంటని పరిశీలిస్తే మొదటగా కనిపించేది అతలాకుతలమైన ఆర్థిక వ్యవస్థే. ప్రతి నెలా జీతాలు, పింఛన్లు ఇవ్వడానికే అక్కడా ఇక్కడా తడుముకుంటూ, ఎక్కడో అక్కడ అప్పులు చేస్తూ నెట్టుకొస్తున్న జగన్ ప్రభుత్వం, ఒక్క విద్యారంగానికే కాదు... ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలను కూడా సక్రమంగా చేపట్టలేని చేతకాని స్థితిలో పడిపోయింది. దాని ఫలితం... పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యావ్యవస్థపై దారుణంగా పడింది.



ఎక్కడైనా పెద్ద మొత్తంలో అప్పు పుట్టాలంటే కొన్ని ఖర్చులు తగ్గించుకునే నిబంధనలకు తలొగ్గాల్సిన పరిస్థితుల్లోకి జగన్ ప్రభుత్వం దిగజారిపోయింది. అలా కొన్ని నిబంధనలకు లోబడి ప్రపంచ బ్యాంకు నుంచి రూ. 1862 కోట్లు రుణం చేయాల్సి వచ్చిన నేపథ్యంలోనే వ్యయాల నియంత్రణ కోసం సర్కారు బడులను మూసివేయడం, టీచర్ పోస్టులను రద్దు చేయడం లాంటి అనుచిత నిర్ణయాలు తీసుకోక తప్పలేదు.

* **నయవంచక విధానాలు**

వాస్తవాలు ఒకలా ఉంటే, వైకాపా ప్రభుత్వం మాత్రం నయవంచక విధానాలకు తెర తీసింది. విద్యావ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేస్తామంటూ ప్రచారాలతో ఊరించి అందుకు భిన్నమైన నిర్ణయాలను అమలు చేసింది. ఉపాధ్యాయ నియామకాలను నిలిపి వేసింది. సబ్జెక్టు టీచర్లతో బోధనంటూ వంక పెట్టి 3, 4, 5 తరగతులను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి సెకండరీ గ్రేడ్ టీచర్లను సర్దుబాటు చేసింది. 7752 ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్, సెకండరీ గ్రేడ్ టీచర్ల పోస్టులను రద్దు చేసేసింది. తరగతుల విలీనం కారణంగా విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి 587 సర్కారు ప్రాథమిక స్కూళ్లు మూతబడ్డాయి. ఇక ప్రభుత్వ నిర్ణయాల కారణంగా 1365 ఎయిడెడ్ స్కూళ్లు కనుమరుగయ్యాయి. పిల్లల సంఖ్య తగ్గిపోవడంతో ఏకోపాధ్యాయ బడుల సంఖ్య పెరిగిపోయింది. ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ పేరుతో ఉన్నవారినే సర్దుబాటు చేసి కొత్త నియామకాలకు నీళ్లొదిలింది. తరగతుల్లో విద్యార్థుల పరిమితి సంఖ్యను పెంచడం వల్ల టీచర్ల అవసరం లేకుండా అతితెలివి ప్రదర్శించింది. దాంతో వాస్తవానికి రాష్ట్రంలో మొత్తం 18,520 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఆ విషయాన్ని మరుగుపరిచి కేవలం 8,366 ఖాళీలనే చూపిస్తోంది. ఫలితంగా 10,154 పోస్టులను ప్రభుత్వం మాయం చేసినట్టయింది. అసలు ఏకోపాధ్యాయ పాఠశాలలు లేకుండా చేస్తామంటూ ప్రచారం చేసుకున్న జగన్ ప్రభుత్వం, వాస్తవానికి అందుకు విరుద్ధంగా వ్యవహరించి మోసపూరిత విధానాలకు పాల్పడింది. అందువల్ల 2020లో ఏకోపాధ్యాయ బడులు 7774 ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య ఏకంగా 9,602కి పెరిగిపోయింది. ఫలితంగా 1 నుంచి 5 వరకు తరగతులున్న పాఠశాలల్లో ఉపాధ్యాయులపై తీవ్రమైన పని ఒత్తిడి పడింది. ఒకే గదిలో అందరినీ కూర్చోబెట్టడం వల్ల ఎవరికి ఏ పాఠం చెబుతున్నారో తెలియని దుస్థితి ఏర్పడింది.

* **విలీనమా? వినాశనమా?**

ఇక పాఠశాలల విలీనంలాంటి అనాలోచిత నిర్ణయాల వల్ల ఊళ్లలో బడుల ఉనికే అనిశ్చితిలో పడిపోయింది. ఊరి బడిలో ఉండే 3, 4, 5 తరగతులను దూరంగా ఉండే ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు తరలించడంతో అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు కూడా అనేక ఇబ్బందులకు గురయ్యారు. ఇంటికి దగ్గర్లో ఉండే బడికి బదులు దూరంగా ఉండే చోటకు పంపడం పల్లెల్లోని లక్షలాది మందిని దూరాభారానికి గురిచేసింది. ఒకే కుటుంబంలోని పిల్లలు వేర్వేరు స్కూళ్లలో చదవాల్సి రావడం పెద్ద సమస్యగా మారింది. పిల్లల్ని స్వయంగా స్కూలులో దిగబెట్టే తల్లిదండ్రులు వ్యయప్రయాసలకు గురి కావలసి వచ్చింది. ఇలాంటి వాస్తవిక పరిస్థితులను అంచనా వేయడంలోను, గ్రహించి సరిదిద్దడంలోను జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విధిలేక ఖర్చు అధికమైనా ప్రైవేటు స్కూళ్లను ఆశ్రయించక తప్పలేదు. రాష్ట్రంలో ప్రస్తుతం 9000 కు పైగా పాఠశాలల్లో కేవలం 20 మంది లోపు పిల్లలే ఉన్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థమవుతుంది. వీటిలో సైతం విద్యార్థులు తగ్గితే ఊరి బడికి తాళం పడక తప్పదు. రాష్ట్రంలో మొత్తం 44 వేల పాఠశాలలు ఉండగా, వీటిలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు కేవలం 10,748 మాత్రమే. పల్లెపల్లెల్లో అత్యధికంగా ఉండే ప్రాథమిక పాఠశాలల్లో ఎక్కువగా సెకండరీ గ్రేడ్ టీచర్లే ఉన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో 2020లో 7774 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఇప్పుడు 9602కి పెరిగాయి. వీటిలో అత్యధిక పాఠశాలల్లో 20 లోపు విద్యార్థులే ఉండడంతో వీటి పరిస్థితి తుమ్మితే ఊడిపోయే ముక్కులాగా తయారైంది.

* **వాస్తవాలకు భిన్నంగా ప్రచారం**

ఓ పక్క పాఠశాల విద్య పరిస్థితి ఇలా కునారిల్లుతుంటే, జగన్ ప్రభుత్వం మాత్రం ఇదేమీ పట్టించుకోకుండా విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చామంటూ గప్పాలు కొట్టుకుంటోంది. మూడో తరగతి నుంచే ప్రభుత్వ బడుల్లో సబ్జెక్టు కాన్సెప్టును తీసుకొచ్చామంటూ ప్రకటనలు జారీ చేస్తూ కాలక్షేపం చేస్తోంది. ప్రాథమిక పాఠశాలలు, సెకండరీ గ్రేడ్ టీచర్ల సంఖ్యను తగ్గించడానికి, తద్వారా నిర్వహణ ఖర్చులను ఆదా చేసుకోడానికే జగన్ ప్రభుత్వం ఇలాంటి విధానాలకు పాల్పడిందనేది నిర్వివాదాంశం. తరగతుల తరలింపు విధానం వల్ల వేలాదిగా ఉండే పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ల పని తగ్గిపోయింది. దాంతో వీరికే పదోన్నతులు కల్పించి ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లుగా సర్దుబాటు చేయడం ద్వారా ప్రభుత్వం కొత్తగా డీఎస్సీ నియామకాలు చేపట్టకుండా భారీగా నిధులు మిగుల్చుకుంది. ఇలా జగన్ హయాంలో మొత్తం విద్యావ్యవస్థకే వినాశకాలం దాపురించింది!

## ఎస్‌సి కమీషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ కు వినతిపత్రం


**పాయకరావుపేట (జనస్వరం)** : ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ, గురుకుల హాస్టళ్లలో విధ్యాభ్యాసం చేస్తోన్న విధ్యార్థినీ, విధ్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర ఎస్ సి కమీషన్ ఛైర్మన్ మారుమిడి విక్టర్ ప్రసాద్ కు అప్పా (ఆల్ ఇండియా పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిల్లా చంద్రం, అసోసియేషన్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. కాకినాడ జిల్లా, తుని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో డాక్టర్ విక్టర్ ప్రసాద్ ను కలసిన అప్పా ప్రతినిధులు స్థానికి విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ, గురుకుల వసతి గృహాలు, అంగన్ వాడీ కేంద్రాల్లో విధ్యార్థినీ, విధ్యార్థులకు సన్న బియ్యంతో భోజనం పెట్టాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో చదువుకొనే డిగ్రీ, నీట్, ఐఐటి, ట్రిబుల్ ఐటి, బి ఎస్సీ నర్సింగ్, ఐటీఐ, పోలిటెక్నిక్, ఎంబిబిఎస్, ఇంజనీరింగ్, ఐఎఎస్, ఐపిఎస్ కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా విధ్యార్థుల మెస్ ఛార్జీలను మూడు వేలు రూపాయలు, కాస్మోటిక్ ఛార్జీలను వెయ్యి రూపాయలకు పెంచాలన్నారు. నాడు-నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ, గురుకుల పాఠశాలను అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రతీ ఏటా డిఎస్సీ నిర్వహించి



నిరుద్యోగులను ఆదుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ, గురుకుల పాఠశాలల్లో రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎస్ సి కమీషన్ ఛైర్మన్ మారుమిడి విక్టర్ ప్రసాద్ ను కలసి వినతిపత్రం సమర్పించిన వారిలో అప్పా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిల్లా చంద్రం, విశాఖపట్నం, అనకాపల్లి ఉమ్మడి జిల్లాల అప్పా అధ్యక్షుడు పులగల రాము, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు యాదగిరి పాండురంగ, జిల్లా ప్రధాన కార్యదర్శి తెరపల్లి ఆనంద్, అప్పా రాష్ట్ర నాయకులు దొండపాటి విజయ్ సాగర్ తదితరులు ఉన్నారు.

## మాగంటి విజయోత్సవ ర్యాలీలో భారీగా పాల్గొన్న ప్రజలు

జూబ్లీహిల్స్ ( జనస్వరం ) : జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేగా మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా, కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి భారీగా విజయోత్సవ ర్యాలీ తీసి, వివిధ బస్తీల మీదుగా సాగింది. ఈ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మాగంటి గోపీనాథ్ విజయానికి ఆనందంగా వారికి పుష్పాలతో, శాలువా లో సత్కరించారు అలాగే వారిపైన పూలవర్షం కురిపించడం జరిగింది. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను కాబట్టి, నేడు వారి అభిమానాన్ని చురగొని మూడోసారి విజయం సాధించానని, ఎల్లప్పుడూ కూడా ఇలాగే ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి భారీ ర్యాలీ గా యూసుఫ్ గూడా డివిజన్ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీ లో మాజీ డివిజన్ అధ్యక్షుడు బసవరాజ్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్ కుమార్, సెక్రటరీ నర్సింగ్ యాదవ్, సీనియర్



నాయకులు ఏ. సురేందర్ యాదవ్, గాంధీ అధిక సంఖ్యలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఈ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు.

## మిచౌంగ్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**పర్చూరు ( జనస్వరం )** : మిచౌంగ్ తుపాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల ని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూ రు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పిలుపునిచ్చారు. సోమ వారం పర్చూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే ఏలూరి విస్తృతం గా పర్యటించారు.ఈ సందర్భం గా పలువురు రైతులతో మాట్లా డి, పంటల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడు తూ,మిచౌంగ్ తుఫాను మంగళ వారం,బాపట్ల సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, వాతా వరణ శాఖ అధికారులు చెప్తు న్నారని ప్రజలందరూ సురక్షి తంగా ఉండాలన్నారు. ఈ తుఫాను కు గంటకు 110 కి.మీ. వేగంతో గాలులు వచ్చే అవకాశం ఉందని, అధికారులు చెబుతున్నారని ప్రజలందరూ రక్షణ చర్యలు తీసుకోవాలన్నా రు. తుఫాను ప్రభావంతో పంట లకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. రైతాంగానికి ప్రభు త్వం అండగా నిలవాలన్నారు. తుఫాను ప్రభావంతో బాపట్ల జిల్లా వ్యాప్తంగా, శనగ,మిరప, ప్రత్తి, వైట్ బర్లి పంటలు దెబ్బతి నే అవకాశం ఉందని, అధికారు లు రైతాంగానికి సూచనలు అం దించాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి, అవసర మైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నా రు. అధిక శాతం నీరు కలుషిత మయ్యే అవకాశం ఉందని, త్రా గు నీరు, శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పర్చూరు, గోరంట్ల వారి పాలెం గ్రామాలలో, ఇటీవల మరణించిన వారి కు టుం బా ల ను , అ నా రో గ్యం తో బాధపడు తున్న పలు కుటుంబాలను పరామర్శించి, పలు కుటుంబా లకు బాసటగా నిలిచారు. చింతపల్లి పాడు మహేష్ నివాసంలో,



అయ్యప్ప స్వామి ఇరు ముడి కార్యక్రమంలో పాల్గొని, పూజలు నిర్వహించారు. పర్చూరు నెహ్రూ కాలనీకి చెందిన సయ్యద్ సుభాని మరణించగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. పర్చూరుకు చెందిన నరాల శెట్టి కృష్ణ సతీమణి దుర్గమ్మ సంస్మరణ కార్యక్రమా నికి హాజరై, ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. పర్చూరు అంబేద్కర్ కాలనీ చెందిన ఆర్టీసీ డ్రైవర్ దేవరపల్లి నల్లయ్య పార్థివదేహానికి నివాళులర్పించారు. గోరంట్ల వారి పాలెం గ్రామానికి చెందిన తొలి గ్రామ సర్పంచ్ సూరాబత్తిని రామయ్యను పరామర్శించారు. గోరంట్లవారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సింగు శ్రీనివాసరావును పరామర్శించారు.

## జాతీయ రహదారిపై ట్రాఫిక్ ను పునరుద్ధరించిన సీఐ

**రేణిగుంట (జనస్వరం)**: రేణిగుంట మండలం గాజుల మండ్యం తిరుపతి - చెన్నై జాతీయ రహదారిపై భారీ వృక్షం పడి ట్రాఫిక్ కిలోమీటర్లు మేర స్తంభించింది. సమాచారం అందుకున్న గాజుల మండ్యం సీఐ సుబ్బరాయుడు తమ సిబ్బందితో హుటాహుటిన జాతీయ రహదారి వద్దకు చేరుకున్నారు. రోడ్డుపై అడ్డంగా భారీ వృక్షం పడడంతో జాతీయ రహదారిపై సుధూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు గంటల గంటలు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించిపోయింది. గాజులమండ్యం సీఐ సుబ్బరాయుడు జెసిబి సాయంతో భారీ వృక్షాన్ని తొలగించారు. స్తంభించిన ట్రాఫిక్ ను గాజుల మండ్యం సీఐ సుబ్బరాయుడు పునరుద్ధరించారు. జాతీయ రహదారిపై వాహనదారులు గాజులమండ్యం సీఐ సుబ్బరాయుడును అభినందించారు.



## లోతట్టు ప్రాంతాలకు వెంటనే అన్ని రకాల సహాయ సహకారాలు అందజేయాలి

**రేణిగుంట (జనస్వరం )** : రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ తారక రామానగర్ లో లోతట్టు ప్రాంతాలకు వెంటనే అన్ని రకాల సహాయ సహకారాలు అందజేయాలని, అదే విధంగా మాటలకు పరిమితం కాకుండా చేతల్లో సహాయాన్ని అమలు చేయాలని అధికారులు వెంటనే స్పందించాలని సిపిఎం పార్టీ కార్యదర్శి సత్య శ్రీ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం నాయకులు తారక రామా నగర్ లో లోతట్టు ప్రాంతాలను పర్యటించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరరాజా నుండి తారకరామా నగర్ వరకు ఉన్న రహదారిని వెంటనే పక్కాగా ఏర్పాటు చేయాలని,ఆమె సందర్భంగా చెప్పుకొచ్చారు, అదే విధంగా తారకరామా నగర్ లో ఈ మధ్యకాలంలో మూడు స్కూటర్లు ,అనేక ఆటోల స్పేర్ పార్ట్లు, ఒక కుదవ అంగడి దొంగతనం జరిగిందని లక్షలాది రూపాయలు దోచుకున్నారని వెంటనే ఈ దొంగల్ని పట్టుకొని తగిన శిక్ష విధిస్తూ ఆ వస్తువులు రికవరీకి ప్రయత్నం చేయాలని మీచాంగ్ తుఫాను దాదాపు 110 కిలోమీటర్ల వేగంతో ప్రజల్ని తాకనుందని కావున తగిన ఏర్పాట్లతో ప్రభుత్వం ఉండాలని ఆమె డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ప్రకటించిన రెండు కోట్లు జిల్లాకు చేసిన



సహాయాన్ని మరింతగా పెంచాలని ప్రతి కూలి కుటుంబానికి సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. సిపిఎం నాయకుడు రాజశేఖర్ మాట్లాడుతూ ఉపాధి కోల్పోయిన ప్రతి కార్మిక కుటుంబానికి వరద సహాయంగా బియ్యం, పప్పు, నూనె, 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుజాతమ్మ, కుమారి, దీప, పావని, రాధిక, వంశీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో, మాదిగాని నాయకత్వంలో రిలే నిరాహార దీక్ష

**చీరాల ( జనస్వరం )** : బహుజనుల సంక్షేమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని, ప్రజాసంక్షేమా నికై, రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల శ్రేయస్సు కై, జనం కోసం జగన్ పోరాటం చేస్తుంటే, అడ్డదారుల లోనైనా, అధికారాన్ని దక్కించు కోవాలనే ఆరాటంతో, కులోన్మాదులైన ప్రతిపక్షాలు ఏకమవుతున్నా యని, బహుజన పరి రక్షణ సమితి సారథి, సోషల్ డెమొ క్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగాని గురునాథం విమర్శించారు.అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా, చీరాల నుండి ఢిల్లీ స్థాయికి ఎదిగి, సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షునిగా, పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికై, విశేష కృషి చేస్తున్న సీనియర్ నేత మాదిగాని గురునాథం నాయకత్వంలో, బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో, చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 1163 వ రోజు కు చేరాయి. మి చౌంగ్ తుఫాన్ నేపథ్యంలో, అకాల వర్షం లోను దీక్షల కొనసాగుతూ ఉండటం బహుజనుల సంకల్పానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రజా ఉద్యమ నేత మాదిగాని గురునాథం మాట్లా డుతూ, ప్రజాసంక్షేమమే లక్ష్యం గా,సంక్షేమ పాలనయే ధ్యేయంగా, రాష్ట్రాన్ని అత్యద్భుతంగా ముఖ్యమంత్రి జగన్ అభివృద్ధి చేస్తుంటే, అభివృద్ధిని అడ్డుకుం టున్న ప్రతిపక్షాల వైఖరి దారు ణమంటూ, తీవ్ర ఆవేదన వ్య క్తం చేశారు. అభివృద్ధిని ప్రోత్స హించకపోయినా ఫరవాలేదు కానీ, అభివృద్ధిని అడ్డుకోవడం దారుణమని, ప్రతిపక్షాల వైఖరి ని తీవ్రంగా ఖండించారు. గత 75 ఏళ్లలో ఏ ముఖ్యమంత్రి చే యని రీతిలో, అతి చిన్న వయ సు లోనే, దేశంలోని మిగిలిన రాష్ట్రాలవారికి ఆదర్శంగా నిలి చేలా, సంక్షేమ పాలన అందజే స్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి అని ప్రశంసిస్తూ, జగన్ కి మద్దతుగా నిలిచారు. మూడు రాజధానుల ఏర్పాటు తో, చేపడుతున్న పాలనా వికేంద్రీకర ణకు మద్దతుగా, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం, తాళ్లాయ పాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్ లో, బహుజన పరి రక్షణ సమితి ఆధ్వర్యంలో, ఉద్యమానికి శ్రీకా రం చుట్టడంలో కీలక పాత్ర పోషించారు. 54 వేల మంది



పేదలకు ఇళ్ల పట్టాలు సాధిం చడంతో పాటు, స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమం ఏర్పాటుకు ఉద్యమం ఊతమిచ్చింది. పాలనా వికేంద్రీ కరణ నిమి త్తం, మూడు రాజధానుల ఏ ర్పాటు సాను కూల దశలో ఉన్న సంగతి ప్రజలందరికీ తెలిసిందే. దేశ చరిత్ర లో కనీ వినీ ఎరుగని రీతిలో, రిలే నిరాహారదీక్షలు 1163వ రోజుకు చేరాయి. ఈ క్రమంలో ప్రతిపక్షా లని ఏకి పారేస్తూ, ప్రతి పక్షనేత ల అవినీతి, అక్రమాలు, అరాచ కాలను ఎండగడుతూ, ముఖ్య మంత్రి జగన్ హయాంలో, వైసిపి ప్రభుత్వం చేపడుతున్న ప్ర జా సంక్షేమ పథకాలను, ప్రజ ల్లోకి తీసుకు వెళ్లేందుకు అంకి తభావంతో, మాదిగాని గురు నాథం కృషి చేస్తున్నారు. అంబేద్కర్ భావ జాలంతో, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, స్వర్గీయ మాదిగాని వెంకటేశ్వ ర్లు కుమారునిగా, రాజ్యాంగ పరిరక్షణకై, రాష్ట్ర అభివృద్ధికై, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, సీనియర్ నేత మాదిగాని గురు నాథం, బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో, చేపడు తున్న రిలే నిరాహార దీక్షలు, దేశ వ్యాప్తంగా చర్చనీయాం శంగా మారాయి. మాదిగాని గురునాథం చేపట్టిన ప్రజా ఉద్యమం 1163వ రోజుకు చేరి, చరిత్రలో సువర్ణ అక్ష రాలతో లిఖించేలా ఇంకా కొన సాగుతూనే ఉండటం విశేషం. చీరాల నుండి తాళ్లాయపాలెం వెళ్లి, ప్రజా సంక్షేమానికై సీనియర్ నేత మాదిగాని గురునాథం బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం చేపట్టడం గమనార్హం.

## 2024లో జనసేన - తెదేపా ప్రభుత్వం ఏర్పడడం ఖాయం



చింతపల్లి (జనస్వరం) : 2024లో జరిగే ఎన్నికలలో జనసేన-తెదేపా ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని పాడేరు నియోజకవర్గ సీనియర్ జన సైనికురాలు కిల్లంగి పద్మ అన్నారు. ఆ పార్టీ అధికార ప్రతినిధి బొంకుల దివ్యత తో కలిసి మండలంలోని గొందిపాకల పంచాయతీ పరిధిలోని చినబరడ, చెరువు వీధి గ్రామాలలో సందర్శించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గ్రామస్తులతో అత్యవసర సమావేశం నిర్వహించి, జనసేన సిద్ధాంతాలపై యువతీ యువకులకు వివరించడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క జన సైనికుడు నడుం బిగించి మన్యంలో నెలకొన్న సమస్యలపై పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె సూచించారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడి మన్య ప్రాంత ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంలో తీవ్రంగా మోసం చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులు గాం గంటన్న దొర, మల్లు దొరల కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి జనసేన పార్టీ విస్తరణ కోసం చర్చించారు. రాబోయే రోజులలో వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి మన్యప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా తమ కార్యచరణ ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ జర్ర అంకిత్, గాం కుటుంబ సభ్యులు రామమూర్తి, చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారీ వర్షం కారణంగా రేణిగుంటకు చేరుకోవాల్సిన విమానాలు రద్దు




రేణిగుంట (జనస్వరం) : మీచౌంగ్ తుఫాను ప్రభావంతో వర్షం కారణంగా రేణిగుంట అంతర్జాతీయ విమాన ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు... వాతావరణం అనుకూలించక ఆకాశంలోనే చక్కర్లు కొట్టి ల్యాండ్ కానీ ఇండిగో,స్పైస్ జెట్, ఎయిర్ ఇండియా విమానాలు అనంతరం స్పైస్ జెట్ విమానం బెంగళూరుకు వెళ్ళింది. ఇండిగో, ఎయిర్ ఇండియా విమానాలు హైదరాబాదుకు పయనమయ్యాయి. ఇకమీదట రావాల్సిన విమానాలన్ని కూడా వాతావరణం అనుకూలించక పోవడం వలన విమానాలన్నీ రద్దు అయ్యాయి. రేణిగుంట విమానాశ్రయం నుండి పలు ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు చేసేది లేక వెనుదిరిగారు. ముఖ్య ప్రయాణికులకు విమానాశ్రయ సిబ్బంది ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ఉదయం విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర మంత్రి పెదిరెడ్డి రామచంద్రా రెడ్డి తుఫాన్ కారణంగా విమానాలు రద్దు అయిన విషయం తెలుసుకుని వెనుదిరిగారాని సమాచారం.

## తుఫాన్ లో ప్రజలకు అండగా ప్రధమ పౌరుడు

రేణిగుంట (జనస్వరం) : మిచాంగ్ తుఫాన్ ప్రభావం వల్ల గత మూడు రోజులుగా రేణిగుంట పంచాయతీలో ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలలో జలమయమయ్యాయి. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాలు,వైకాపా మండల ఇన్చార్జ్ పవిత్రమ్మ సూచనల మేరకు పంచాయతీ పాలకమండలి సభ్యుల సహకారంతో సర్పంచ్ నగేషం తుఫాను సైతం లెక్కచేయకుండా ప్రజల మధ్యనే ఉంటూ లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ వరద నీరు మళ్లించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారు. సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు,పంచాయతీ పారిశుద్ధ కార్మికులను అప్రమత్తం చేస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారు. జెసిబిల తో వరద నీరు వెళ్లే విధంగా కాలవల్లో పుడికలు తీపిస్తూ గాలికి విరిగిన చెట్లను తొలగిస్తూ వర్షాల్లోనే లోతట్టు ప్రాంతాల్లోనే ఉంటూ ప్రజలకు అండగా ఉన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఈశ్వరమ్మ. ఉప్పు రమణ. మొదలవారు పాల్గొన్నారు



## విద్యార్థులు గంజాయి మత్తుకు దూరంగా ఉండాలి



చింతపల్లి (జనస్వరం) : విద్యార్థులు గంజాయి మత్తుకు దూరంగా ఉండాలని ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.రాజు, చింతపల్లి సిఐ రమేష్, ఎస్సై అరుణ్ కిరణ్ లు అన్నారు. సోమవారం వారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ సౌజన్యంతో చింతపల్లి ప్రభుత్వ గురుకుల కళాశాల ఆవరణలో విద్యార్థినీ, విద్యార్థులకు గంజాయి వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని, విద్యార్థులు గంజాయి మత్తుకు దూరంగా ఉండాలని అన్నారు. ఇప్పటికే కొందరు విద్యార్థులు మత్తు పానీయాలకు అలవాటు పడి, చెడు మార్గంలో పయనిస్తూ, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారు గుర్తు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తుకై అహర్నిశలు కష్టపడుతూ, వారి బంగారు భవిష్యత్తు కోసం తమ జీవితాన్ని కూడా త్యాగం చేసేందుకు తల్లిదండ్రులు సిద్ధంగా ఉన్నారన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి మార్గంలో నడవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థుల భావితవ్యం విద్యార్థుల చేతులలోనే ఉంటుందని, మంచి మార్గంలో పయనిస్తూ చదువుపై దృష్టి పెడితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మిచౌంగ్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో, అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**చీరాల జనస్వరం** : మిచౌంగ్ తుఫాన్ హె చ్చరికల నేపథ్యంలో, అధికారు లు అప్రమత్తంగా ఉండాలని, బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ అధికారులను ఆదేశించారు. చీరాల మండలం, వాడరేవు సముద్ర తీరం వద్ద పరిస్థితిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సిహెచ్.శ్రీధర్ మాట్లాడుతూ, తుఫాన్ ప్రభావంతో, కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు, మిగిలినచోట్ల తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని, ఈదురు గాలులు వీస్తాయని, ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండా లని సూచించారు. మత్స్యకా రులు ఎవరూ సముద్రంలోకి వెళ్లరాదని హెచ్చరించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. జాయింట్ కలెక్టర్ శ్రీధర్ తో పాటు, ఆర్డీవో సరోజినీ, తహసిల్దార్ జీవిగుంట ప్రభా కరరావు, అధికారులు ఉన్నారు.

## ప్రజావ్యతిరేక భూయాజమాన్య హక్కు చట్టంను రద్దు చేయాలి





**చీరాల జనస్వరం** : ప్రజావ్యతిరేక భూ యాజమాన్య హక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.రమేష్ బాబు డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక భూ యాజమాన్యహక్కు చట్టాన్ని రద్దు చేయాలని, న్యాయవాదులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.రమేష్ బాబు, పోతిన వెంకన్న చౌదరి, మేరుగ రవికుమార్, బూదరాజు శశి కిరణ్, ఎం.అశో క్ కుమార్, తన్నీరు సురేష్, ఎం. తారక రామారావు, జి. స్నేహ, ఎం. కొండయ్య, ఆరోగ్యారావు, బెండపూడి శ్రీనివాసరావు, జి. విఠల్ రెడ్డి, విష్ణు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## కరకంబాడి రైల్వే గేటు మూత



**రేణిగుంట (జనస్వరం)** : రేణిగుంట -కడప రైలు మార్గంలోని కరకంబాడి గ్రామం వద్ద ఉన్న రైల్వే గేటును సోమవారం నుంచి 7వ తేదీ వరకు మూత వేస్తున్నామని అధికారులు తెలిపారు. రైల్వే గేటు పరిధిలో ఉన్న రైలు మార్గాన్ని, రైలు గేట్ల మరమ్మత్తులు చేయడానికి ఈ నిర్ణయం తీసుకుంటున్నామని తెలిపారు. వాహన చోదకులు సహకరించాలని కోరారు.

## తుపాను ఎఫెక్ట్: తిరుమల ఘాట్ రోడ్లలో ద్విచక్రవాహనదారులకు ఆంక్షలు



తిరుపతి ( జనస్వరం ) : బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర తుపాను 'మిగ్జామ్' నెల్లూరు, తిరుపతి జిల్లాలపై అత్యధిక ప్రభావం చూపిస్తోంది. ఈ రెండు జిల్లాల్లో ఈ ఉదయం నుంచి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలలోనూ భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో టీటీడీ అప్రమత్తమైంది. తిరుమల ఘాట్ రోడ్లలో ద్విచక్రవాహనదారులకు ఆంక్షలు విధించింది. రేపు (డిసెంబరు 6) ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకే ఘాట్ రోడ్లపై ప్రయాణించేందుకు అనుమతి ఉంటుందని స్పష్టం చేసింది. కొండచరియలు విరిగిపడడం, పొగమంచు వల్ల రహదారి కనిపించకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని టీటీడీ ఆందోళన చెందుతోంది. తిరుపతి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 9 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు కూడా వీస్తుండడంతో అధికారులు ముందు జాగ్రత్తగా విద్యుత్ సరఫరా నిలిపివేశారు. వరద ముంపు నేపథ్యంలో అధికారులు పెన్నా నది పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. అనంతసాగరం, చేజర్ల, ఆత్మకూరు, సంగం మండలాల్లో గిరిజనులను పునరావాస కేంద్రాలకు తరలించారు. కాగా, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యాసంస్థలు నేడు, రేపు సెలవు ప్రకటించాయి. కృష్ణా జిల్లాపైనా మిగ్జామ్ తుపాను ప్రభావం పడింది. దాంతో జిల్లాలో రేపు కూడా పాఠశాలలకు సెలవు ఉంటుందని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## చెన్నైలో గత 70-80 ఏళ్లలో ఎన్నడూ లేనంత వర్షం కురిసింది

చెన్నై ( జనస్వరం ) : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న 'మిగ్జామ్' తుపాను చెన్నై నగరంలో వర్ష బీభత్సం సృష్టించింది. అతి భారీ వర్షాలతో చెన్నై పూర్తిగా జలమయం అయింది. నగరంలో ఎటు చూసినా నీరే. దీనిపై తమిళనాడు పురపాలక శాఖ మంత్రి కేఎన్ నెహ్రూ స్పందించారు. నగరంలో గత 70-80 ఏళ్లలో ఎన్నడూ లేనంత వర్షం కురిసిందని వెల్లడించారు. తనకు తెలిసినంతవరకు చెన్నై ఇంతటి భారీ వర్షాలను ఎప్పుడూ ఎదుర్కోలేదని తెలిపారు. అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నప్పటికీ, తుపాను తీవ్రత దృష్ట్యా ఆ చర్యలు సరిపోలేదని వెల్లడించారు. తుపాను విలయం ముందు తమ యంత్రాంగం విఫలమైందని కేఎన్ నెహ్రూ అంగీకరించారు. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ ద్వారా 3 లక్షల మందికి ఆహారం అందిస్తున్నట్టు తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలను తరలించేందుకు బోట్లు పంపించామని చెప్పారు. సహాయ చర్యల కోసం 5 వేల మంది సిబ్బందిని ఇతర జిల్లాల నుంచి రప్పించామని వెల్లడించారు. కాగా, చెన్నైలో కుండపోత వానలు కురుస్తుండడంతో విమానాశ్రయంలోకి నీళ్లు ప్రవేశించాయి. దాంతో మూడు విమానాలను బెంగళూరుకు మళ్లించారు. వరద నీరు ప్రవేశించడంతో 14 రైల్వే సబ్ వేలను అధికారులు మూసివేశారు. పలు ప్రాంతాల్లో రోడ్లపైకి నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తాంబరంలో నీటిలో చిక్కుకుపోయిన 15 మందిని ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రక్షించాయి. తుపాను కారణంగా నగరంలోని కోర్టులకు సెలవు ఇచ్చినట్టు మద్రాస్ హైకోర్టు ప్రకటించింది. అటు, చెంగల్పట్టు, తిరువళ్లూర్, కాంచీపురం జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి.



## నాగార్జునసాగర్ డ్యామ్ వివాదంలో కేఆర్ఎంబీకి తెలంగాణ ఈఎన్సీ విజ్ఞప్తి



ఇటీవల (నవంబరు 29) నాగార్జునసాగర్ డ్యామ్ పై ఏపీ, తెలంగాణ ప్రభుత్వ వర్గాల మధ్య ఉద్రిక్తత నెలకొన్న సంగతి తెలిసిందే. డ్యామ్ లోని పలు గేట్లను స్వాధీనం చేసుకున్న ఏపీ పోలీసులు నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపీ పోలీసులకు, తెలంగాణ పోలీసులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ అంశంలో కేంద్ర హోంశాఖ చొరవ తీసుకుని ఇటీవలే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. ఈ నేపథ్యంలో, నవంబరు 28కి పూర్వం ఉన్న పరిస్థితిని పునరుద్ధరించాలంటూ తాజాగా తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్ రావు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి విజ్ఞప్తి చేశారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఇటీవల నిర్వహించిన సమావేశంలో పేర్కొన్న మేరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు బాధ్యతలు తెలంగాణ వద్దే ఉంచాలని కోరారు. అందుకు అనుగుణంగా ఏపీ ప్రభుత్వం కూడా చర్యలు తీసుకునేలా చూడాలని పేర్కొన్నారు. సాగర్ డ్యామ్ వద్ద సీఆర్పీఎఫ్ బలగాల భద్రత ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించిందని ఈఎన్సీ మురళీధర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన కేఆర్ఎంబీ చైర్మన్ కు లేఖ రాశారు.

## బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉండి ఉంటే తెలంగాణలో బీజేపీ గెలిచి ఉండేది

బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉండి ఉంటే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చేదని, ఇప్పటికైనా బండి సంజయ్‌ని తిరిగి అధ్యక్షునిగా చేస్తే రాబోయే మూడు నాలుగు నెలలలో జరిగే లోక్ సభ ఎన్నికల్లో 10 సీట్లను బీజేపీ తప్పకుండా గెలుస్తుందని మాజీ ఎంపీ, బీజేపీ నేత జితేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఒకసారి బీజేపీకి అధికారం వచ్చేవరకు బండి సంజయ్‌నే రాష్ట్ర అధ్యక్షునిగా ఉంచుదామని సూచించారు. బీజేపీకి తెలంగాణలో హైప్‌ను తీసుకువచ్చింది ఆయనే అన్నారు. కేసీఆర్ పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, బీఆర్ఎస్‌ను ఇంటికి పంపించాలని నిర్ణయించుకున్నారని, కానీ బండి సంజయ్‌ని తొలగించడంతో ప్రజలు క్రమంగా కాంగ్రెస్ వైపు మరలినట్లు చెప్పారు. తొలుత బీఆర్ఎస్‌కు బీజేపీ ప్రత్యామ్నాయమని భావించారని, బండి సంజయ్ తొలగింపు తర్వాత కాంగ్రెస్ వైపు చూశారన్నారు.



## రోడ్లు ప్రమాద బాధితులకు డబ్బులు లేకుండానే చికిత్స!



రోడ్లు ప్రమాదాల్లో గాయపడ్డవారికి సకాలంలో వైద్య చికిత్స అందక చాలామంది మృత్యువాతపడుతున్నారు. డబ్బులు లేని కారణంగా చికిత్స ఆలస్యమవుతున్న సందర్భాలు చాలానే ఉంటున్నాయి. దీనిని అధిగమించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స అందించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు సమాచారం. మోటారు వాహనాల సవరణ చట్టం 2019లో భాగంగా దీనిని తీసుకురావాలని భావిస్తున్నట్టు తెలిసింది. మూడు, నాలుగు నెలల్లో అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశాలున్నాయి. ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ఉచిత వైద్య చికిత్స అందించడమే దీని ప్రధాన ఉద్దేశ్యంగా ఉంది.

## మిజోరాంలో జెడ్ పీఎమ్ కూటమి విజయం



మిజోరం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయింది. ఆరు పార్టీల కూటమి జొరామ్ పీపుల్స్ మూవ్ మెంట్ (జెడ్ పీఎమ్) విజయం సాధించింది. మిజోరం అసెంబ్లీలో మొత్తం 40 స్థానాలు ఉండగా జెడ్ పీఎం కూటమి 27 చోట్ల విజయం సాధించింది. అధికార ఎంఎన్ఎఫ్ 10, బీజేపీ 2, కాంగ్రెస్ 1 చోట విజయం సాధించాయి. ఈ ఎన్నికల్లో మిజోరం సీఎం జొరామ్ తంగా ఐజ్వాల్ తూర్పు నియోజకవర్గం-1 నుంచి ఓటమిపాలయ్యారు. మిజోరం అసెంబ్లీ మ్యాజిక్ ఫిగర్ 21 స్థానాలు. మాజీ ఐపీఎస్ అధికారి, ఎంఎల్ఏ లాల్ దుహోమా జెడ్ పీఎమ్ కూటమిని స్థాపించారు. ఈ కూటమిలో మిజోరం పీపుల్స్ కాన్ఫరెన్స్, జొరామ్ నేషనలిస్ట్ పార్టీ, జొరామ్ ఎక్సోడస్ మూవ్ మెంట్, జొరామ్ డీసెంట్రలైజేషన్ ఫ్రంట్, జొరామ్ రిఫార్మేషన్ ఫ్రంట్, మిజోరం పీపుల్స్ పార్టీ సభ్యులుగా ఉన్నాయి. తొలినాళ్లలో ఈ కూటమి సామాజిక సమస్యలపై పోరాడే వేదికగానే ప్రస్థానం ప్రారంభించింది. 2019లో ఈ కూటమికి కేంద్ర ఎన్నికల సంఘం రాజకీయ పార్టీ గుర్తింపునిచ్చింది. అనతికాలంలోనే అధికార మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్) పార్టీకి ప్రత్యామ్నాయం అనదగ్గ స్థాయికి ఎదిగింది. ఇప్పుడు ఏకంగా అధికారాన్ని చేజిక్కించుకుంది.

## రేవంత్ రెడ్డి జర్నలిస్ట్‌గా పనిచేసినప్పటి ఫొటో నెట్టింట వైరల్



టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి సంబంధించిన ఓ ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. ఆయన రాజకీయాల్లోకి వచ్చి దాదాపు ఇరవై ఏళ్లు కూడా కాలేదు. 2017లో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ తర్వాత నాలుగేళ్లకు ఆ పార్టీ అధ్యక్షుడు అయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ఆయనదే ఎక్కువ పాత్ర ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఆయనకు సంబంధించిన పాత ఫొటో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఫొటోలో నల్లటి షర్ట్ వేసుకున్న వ్యక్తి రేవంత్ రెడ్డి. ముప్పై ఏళ్ల క్రితం ఆయన జాగృతి పత్రికలో పని చేశారంటూ ఈ ఫొటో వెలుగుచూసింది. ఆ ఫొటోలో అదే జాగృతిలో పని చేసిన మరో ముగ్గురు స్నేహితులు కూడా ఉన్నారు. ఈ ఫొటోను రేవంత్ అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు షేర్ చేస్తున్నారు. ఏబీవీపీ నేతగా... ఆరెస్సెస్ అనుబంధ పత్రిక జాగృతిలో పని చేశారంటూ బీజేపీ కార్యకర్తలు కూడా గుర్తు చేసుకుంటూ ఫొటోను షేర్ చేస్తున్నారు. జర్నలిస్ట్‌గా ప్రారంభమైన ఆయన కెరీర్.. రాజకీయ నాయకుడిగా ఎదిగి.. ఇప్పుడు ముఖ్యమంత్రి కాబోతున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు పేర్కొంటున్నారు.

WWW.JANASWARAM.COM

జనస్వరం

# ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని ఓడించడమే మా ధ్యేయం



**గంగాధర నెల్లూరు ( జనస్వరం )** : కార్వేటి నగరం మండలం, జనసేన పార్టీ ఇంచార్జి డాక్టర్ యుగంధర్ పొన్న ఆధ్వర్యంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం కారు వేటినగరం మండల కేంద్రంలోని తన నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఇద్దరూ కారణజన్ములని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే ఉద్భవించిన ఉత్తమ నాయకులని ఉద్ఘటించారు. అస్తవ్యస్తంగా, సంపద లేక, అభివృద్ధి లేక, అల్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పునరజ్జీవనం కల్పించడానికి జనసేన, తెలుగుదేశం పొత్తు చారిత్రాత్మకమని తెలియజేశారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ చంద్రబాబు తీసుకునే సమయోచితమైన నిర్ణయం ఏదైనా, దానికి జనసేన కట్టుబడి ఉంటుందని, జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గంలో కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు ఉపయోగపడని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని ఓడించడమే మా ద్యేయమని తెలిపారు. ఓటుకి నోటు ఇవ్వకుండా గెలిచే సత్తా నారాయణస్వామికి ఉందా అని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న కాపులంతా పవన్ కళ్యాణ్ గారితోనే ఉంటారు, జనసేన,తెలుగుదేశం కలిసి సరికొత్త ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని తెలియజేశారు. నీకు సీటు రాదన్న బెంగతో, పవన్ కళ్యాణ్, చంద్రబాబులను విమర్శిస్తే ముఖ్యమంత్రి ఈసారి జరిగే ఎన్నికల్లో టికెట్ ఇస్తారనే భ్రమలో ఉన్నావని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో నిన్ను ఓడించి ఈ నియోజకవర్గం లో సర్వతో ముఖాభివృద్ధిని సాధిస్తామని తెలిపారు. నువ్వు చేయలేని అభివృద్ధిని మేము చేసి చూపిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. మిచాంగ్ తుఫాను ప్రభావం ఎక్కువ ఉన్నందువల్ల నియోజకవర్గంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జనసేన పార్టీ ఆరు మండలాల అధ్యక్షులు మీకు అందుబాటులో ఉంటారని, ప్రతి గ్రామంలో జనసైనికులు కూడా మీకు సహాయ సహకారాలు అందించటానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నరేష్, గంగాధర్ నెల్లూరు మండల బూత్ కన్వీనర్ తులసి కుమార్, కార్వేటి నగరం మండల ఉపాధ్యక్షురాలు సెల్వి, కార్వేటినగరం టౌన్ కమిటీ ప్రెసిడెంట్ రాజేష్, వెదురుకుప్పం మండల అధ్యక్షులు పురుషోత్తం, వెదురుకుప్పం మండల ఉపాధ్యక్షులు మునిరత్నం శెట్టి, కార్వేటినగరం మండల కార్యదర్శి మురళి పాల్గొన్నారు.

# తిరుమలమ్మపాలెం వంతెనను పరిశీలించిన జనసేన నాయకులు



**సర్వేపల్లి ( జనస్వరం )** : వెంకటాచలం మండలం తిరుమలమ్మపాలెం గ్రామానికి వరదలు, తుఫాన్ సమయంలో రాకపోకలు ఆగిపోయే వంతెనను మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో గ్రామస్తులతో కలిసి సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పరిశీలించారు. బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ తిరుమలమ్మపాలెం పంచాయతీలో ఎన్నో ఏళ్లుగా కలగా ఉన్న వంతెన నిర్మాణం జరగలేదు. వర్షాలు, వరదలు వచ్చినా మొట్టమొదట సర్వేపల్లి నియోజకవర్గంలో రాకపోకలు ఆగిపోయేటువంటి తిరుమలమ్మపాలెం గ్రామానికి గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.9 కోట్ల రూపాయల నిధులతో హైలెవెల్ వంతెన నిర్మాణానికి శిలాఫలకం వేశారు. వెంటనే ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలో శ్రీ దామోదరం సంజీవయ్య పవర్ ప్లాంట్ మూడవ గ్రిడ్ ఓపెనింగ్ వచ్చినప్పుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ముఖ్యమంత్రి నిధి నుంచి రూ.12 కోట్ల రూపాయల నిధులతో తిరుమలమ్మపాలెం గ్రామానికి హైలెవల్ వంతెన నిర్మాణానికి అనుమతులు తీసుకురావడం జరిగింది. అక్కడి వరకు బాగానే ఉంది. ఎనిమిది నెలలు అవుతున్న ఇప్పటివరకు హై లెవెల్ వంతెన నిర్మాణం గురించి కనీసం స్పందన లేదు. 12 కోట్ల రూపాయలతో శిలాఫలకం వేసారే తప్ప హై లెవెల్ వంతెన నిర్మాణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. గత రెండు నెలల క్రితం జనసేన పార్టీ అక్కడికి వెళ్లి పరిశీలించి ఆ హై లెవెల్ వంతెన నిర్మాణం గురించి ప్రస్తావించడంతో 12 కోట్లు నుండీ 13 కోట్ల రూపాయలు నిధులతో హై లెవెల్ వంతెన నిర్మాణం చేస్తామని చెప్పి ఆరోజు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రింట్ మీడియా ద్వారా తెలియజేశారు. కానీ హై లెవెల్ వంతెన నిర్మాణం గురించి స్పందన లేదు. దీంతోపాటు తిరుమలమ్మపాలెం గ్రామంలో తుఫాన్ షెల్టర్ అస్తవ్యస్తంగా ఉంది. దానిని కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. రేపు 2024లో ప్రజా ప్రభుత్వంలో తిరుమలమ్మపాలెం గ్రామానికి కలగా ఉన్న హై లెవెల్ వంతెన, తుఫాన్ షెల్టర్ ఈ రెండిటిని నిర్మించి తీరుతాం. ప్రజా ప్రభుత్వంలో తిరుమలమ్మపాలెం గ్రామానికి జనసేన, టీడీపీలు కలిసి ఇచ్చే గిఫ్ట్. అలాగే తిరుమలమ్మపాలెం గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు ఇచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సందూరి శ్రీహరి, పినిశెట్టి మల్లికార్జున్, సుమన్, విజయ్, నవీన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్న వైనం



**విజయనగరం ( జనస్వరం )** : మెరకముడిదం గ్రామంలో స్మశాన వాటిక లేదు. గత 70 80 సంవత్సరాలు నుంచి చెరువుల్లో పాతడం జరుగుతుంది. స్మశాన వాటిక స్థలం కేటాయించాలని జనసేన పార్టీ విజయనగరం జిల్లా ప్రచార కార్యదర్శి రేగిడి లక్ష్మణరావు డిమాండ్ చేశారు. మూడుసార్లు చీపురుపల్లి నియోజకవర్గంకు మంత్రి అయినా బొత్స సత్యనారాయణ కనీసం మౌలిక వసతులు లేని నియోజకవర్గ దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడలేరని అన్నారు. మినిస్టర్ మెరక ముడదాం మండల జడ్పిటిసిగా ఏకగ్రీవమైన చిన్న శ్రీను మండల ప్రజల్ని నియోజకవర్గ ప్రజల్ని మభ్యపెట్టడమే తప్ప అభివృద్ధి శూన్యం అని అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో ఉన్న దళితవాడలందరికి కూడా స్మశాన వాటిక స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాను. వారం పది రోజుల్లో ప్రకటన చేయకపోతే రిలే నిరాహారదీక్షకి చేపడతానని అన్నారు.

# అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ కు అవార్డుల పంట




**విజయనగరం (జనస్వరం)** : జిల్లా పరిషత్ కార్యలయంలో.. ఆదివారం జరిగిన “వాకర్స్ ఇంటర్నేషనల్ (DISTRICT-102; VIZIANAGARAM, SRIKAKULAM &PARVATIPURAM)19th డిస్ట్రిక్ట్ గవర్నర్స్ కాన్ఫరెన్స్’23 లో “2023 సంవత్సరంనకు గాను అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలకు ఉత్తమ వైద్య శిబిరాల నిర్వహణకు ,చలివేంద్రం నిర్వహణకు మరియు స్వేచ్ఛభారత్ కార్యక్రమాల నిర్వహణకు అవార్డులు రావటం జరిగింది. ఈ అవార్డులను డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ శ్రీ కర్రోతు సత్యం,డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ టి.చివంజీవిరావు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ డి.డి.నాయుడు,పాస్ట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఐ. గున్నేశ్వరరావు, రీజియన్ కౌన్సిలర్ 1కె.వి.రమణ మూర్తి,రీజియన్ కౌన్సిలర్ 3 జి.కృష్ణంరాజు, పాస్ట్ గవర్నర్ పి.జి.గుప్త చేతుల మీదుగా క్లబ్ వ్యవస్థాపకధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు (బాలు) కు అందజేశారు. ఈ సందర్భంగా బాలుకు వాకర్స్ క్లబ్ పెద్దలు, అఖిల భారత చిరంజీవి యువత నాయకులు రవణం స్వామి నాయుడు, చింతామణి మహేష్, భవాని రవికుమార్, చందక రాందాస్, జనసేన నాయకులు గురాన అయ్యలు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# విశాఖ దక్షిణంలో దూసుకెళ్తున్న డాక్టర్ కందుల నాగరాజు



**విశాఖపట్నం ( జనస్వరం )** : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా విశాఖ దక్షిణ నియోజకవర్గంలో జనసేన సీనియర్ నాయకులు డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, అభిమానుల మధ్య దిగ్విజయంగా జరుగుతోంది. సోమవారం విశాఖ దక్షిణ నియోజక వర్గంలోని 31, 32 వార్డుల్లో పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి పవనన్న ప్రజాబాటలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 31వ వార్డు గొల్లలపాలెంలో బొండాల దివ్య మరియు ఆనంద్ ల వివాహానికి హాజరై వధువు దివ్యకు బంగారు తాళిబొట్టు, పట్టుచీర, పసుపు కుంకుమలను కానుకగా అందచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు కొల్లూరు రూప, త్రినాథ్, వరలక్ష్మి, నరేంద్ర, తదితరులు హాజరయ్యారు. అనంతరం 32వ వార్డులో పర్యటించారు. ఇక్కడి భీమానగర్లో పినిపిల్లి నాగమణి మరియు గంగాధర్ లవివాహానికి హాజరై వధూవులను ధువు నాగమణి కి బంగారు తాళిబొట్టు, పట్టుచీర, పసుపుకుంకమలను కానుకగా అందచేశారు. ఈ కార్యక్రమంలో డాల్ఫిన్ శంకర్, రమేష్ పాడి, ఎస్. కోదండమ్మ, కే.దేవి, దుర్గ, కుమారి, పుక్కళ్ళ సతీష్ భద్రి, నూకరాజు, సరస్వతి, సంధ్య, పుష్ప తదితరులు ఫాల్గొన్నారు. 30వ వార్డులో వార్డు బాయ్ కాలనీ లో ఇటీవల పుష్పవతి అయిన జి.గగన కుమారికి పట్టుబట్టలు బహూకరించారు.

# ఆదేశాలు ఇచ్చాడు.. ఉద్యోగులు భేఖాతర్



**అన్నవరం ( జనస్వరం )** : పదవిలో ఉండగా ఆదేశాలు ఇచ్చిన అధికారి సొంత గూటికి బదిలీపై వెళ్లడంతో..తదుపరి ఆ ఆదేశాలు ఏ ఒక్కరూ పాటించకపోగా ఎవరేమనుకున్నా ఫర్వాలేదు అని తూచా తప్పకుండా పాటించిన అధికారి ఉదంతమిది. 15 రోజుల క్రితం అన్నవరం దేవస్థానం ఈవోగా చంద్రశేఖర్ ఆజాద్ బదిలీపై వెళ్ళకముందు 27 రోజులు పాటు అధికారులు, ఉద్యోగస్తులు, సానిటరీ సిబ్బందితో సహా అందరూ విధిగా సత్య దీక్షలు పాటించాలని దీక్షలు పాటించలేని వాళ్ళు పసుపు వస్త్రాలు ధరించాలని అలాగే దీక్షలు విరమణ రోజున 9 కిలోమీటర్లు గిరిప్రదక్షణ యాత్ర చేయాలని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. తదుపరి పలు ఆరోపణ కారణాలతో బదిలీపై వెళ్లడంతో ఆయన ఆదేశాలు ఏ ఒక్క ఉద్యోగి గాని సత్య దీక్ష పరులు గాని గిరిప్రదక్షిణ చేయకపోవడం విశేషం. 27 రోజుల దీక్ష అనంతరం ఇరుముడి విసర్జన కార్యక్రమంలో భాగంగా బెండపూడి నుండి తొలిపావంచాల వరకు ఆజాద్ తన భార్యతో కలిసి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా 9 కిలోమీటర్లు గిరిప్రదక్షణ చేయాలని ఇచ్చిన అదేశాలను ఏ ఒక్క అధికారి, ఉద్యోగి,సిబ్బంది తోపాటు సత్యదీక్షాపరులు ఓరిద్దరూ మినహా ఎవరూపాటించపోయినా సీతయ్య ఎవరిమాట వినడూ అన్న చందాన పూర్తిచేసి నిరూపించడం విశేషం. ఏది ఏమైనా ఆజాద్ పట్టుదల ఎలాఉన్నా ప్రతీ సంవత్సరం సత్యదీక్ష చేపట్టిన వారు ఆయాగ్రామాలనుండి రత్నగిరికి ఎలా వచ్చేవారో అదేరీతిన వేలాదిమంది సత్యదీక్షాపరులు ఇరుముడి తో తరలివచ్చి ఇరుముడి మాల విసర్జన చేశారు. ఏఒక్క అధికారి అయిన తన పదవీకాలంలో క్రింది స్థాయి ఉద్యోగుల పట్ల మర్యాదపూర్వకంగా ఉన్నట్లయితే ఆయన చేసిన కాలంలో సేవలను గుర్తించి ఎవరికైనా గౌరవం ఇవ్వడం జరుగుతుంది అన్న నగ్న సత్యం ఏ అధికారికైనా గుర్తించాలి. లేకపోతే సిబ్బంది వల్లే ఇలా అగౌరవం పాలైయ్యేపరిస్తితి ఎదురౌతుంది అని చెప్పవచ్చు.

# జనసేనపార్టీ నేత రావూరి బాలాజీ ఆధ్వర్యంలో కాపు సేవా ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

**- కాపు సేవా ట్రస్ట్ అల్పాహార విందు కార్యక్రమానికి విశేష స్పందన**

**- భవన నిర్మాణకార్మికులకు అల్పాహార విందు**

**- జన సైనికుల సమిష్టి కృషి తో, విజయవంతమైన అల్పా హార విందు**




**చీరాల ( జనస్వరం )** : జనసేన పార్టీ నేత రావూరి బాలాజీ ఆధ్వర్యంలో, కొనసాగుతున్న కాపు సేవా ట్రస్ట్ సామాజిక సేవలు ప్రశంసనీయమని, నేటి యువత కు స్ఫూర్తి దాయకమని చీరాల ప్రజలు అభినందిస్తున్నారు. స్వర్గీయ రావూరి వెంకటసుబ్బయ్య, మీనాక్షమ్మల జ్ఞాపకార్థం, చీరాల కాపు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో, శ్రీమతి డొక్కా సీతమ్మ, పవన్ కళ్యాణ్ బాబుల స్ఫూర్తితో, నిరంతరం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలలో భాగంగా, సోమవారం చీరాల ముంతా వారి సెంటర్ లో, నిర్వహించిన అల్పాహార విందు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ట్రస్ట్ వ్యవస్థాపకులు రావూరి వెంకటేశ్వర్లు, కోటేశ్వరమ్మల నిర్వహణలో, జనసేన పార్టీ నేత రావూరి బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన, జనసైనికుల సమిష్టి కృషితో, భవన నిర్మాణ కార్మికులకు, ప్రజలకు ఏర్పాటు చేసిన అల్పాహార విందు కార్యక్రమం విజయవంతమైంది.పెద్ద సంఖ్యలో హాజరైన భవన నిర్మాణ కార్మికులకు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా, నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. కాపు సేవా ట్రస్ట్ సేవలను ప్రశంసిస్తూ, ట్రస్ట్ నిర్వాహకులను, జన సైనికులను, ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రావూరి బాలాజీ, ఆలా శ్రీధర్, ఆర్ కె నాయుడు బూడిద వరం, బాసి పైడి రెడ్డి, కాటం గారి బ్రహ్మయ్య, షేక్ భాషా, వంగవల్లి భాగ్యలక్ష్మి, జి.కా ళికా, కారంపూడి పద్మిని, వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సాయిబాబా దురియా



**అరకు ( జనస్వరం )** : రాష్ట్రంలో మిచేంగ్ తుఫాను ప్రభావం తీవ్రంగా చూపబోతున్న ఈ నేపథ్యంలో గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులు మరియు జన సైనికులు అప్రమత్తంగా కలిగి ఉండాలని జనసేన పార్టీ మాజీ ఎంపిటిసి సాయిబాబా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను తీవ్రత ప్రభావం చూపగలుగుతున్న ఈ నేపథ్యంలో ప్రభుత్వం దృష్టి సారించవలసిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు. గిరిజన ప్రజల పట్ల ప్రభుత్వ సంబంధిత అధికారులు రక్షణ కవచంగా నిలబడాలని తెలిపారు. తుపాను కారణంగా పంటలు నష్టపోయి తీవ్రంగా రైతులుఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే పంటను నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కల్పించాలని ప్రభుత్వానికి జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది.

# ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన ఐటీ మరియు పొలిటికల్ కోఆర్డినేటర్ల ఆత్మీయ సమావేశం



**విశాఖపట్నం ( జనస్వరం )** : ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన ఐటీ మరియు పొలిటికల్ కోఆర్డినేటర్ల ఆత్మీయ సమావేశం జరిగింది. బోగస్ ఓటర్ జాబితా వెరిఫికేషన్ గురించి మరియు కొత్తగా ఓట్లు చేర్పులు సవరణలు గురించి చర్చించుకోవడం జరిగింది. అలాగే ఉమ్మడి విశాఖ జిల్లా లో భవిష్యత్తు లో జనసేన పార్టీ కార్యాచరణ గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర PAC సభ్యులు కోన తాత రావు, జనసేన రాష్ట్ర ఐటి వింగ్ సభ్యులు మరియు ఉత్తరాంధ్ర రీజనల్ ఐటి కోఆర్డినేటర్ గేదెల సతీష్ కుమార్, విశాఖ జిల్లా జనసేన రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ పాల్గొనడం జరిగింది.

# ఆర్యవైశ్యులలో ఆణిముత్యం కొణిజేటి రోశయ్య



చీరాల ( జనస్వరం ) : ఆర్యవైశ్యులలో ఆణి ముత్యం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళ నాడు మాజీ గవర్నర్ స్వర్గీయ డాక్టర్ కొణిజేటి రోశయ్య, చీరాల నియోజకవర్గ అభివృద్ధికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను అన్నారు. స్వర్గీయ కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా, చీరాల మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ వద్ద వున్న, కొణిజేటి రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా, గవర్నర్ గా, ఇతర పలు ఉన్నత పదవులు అధిరోహించి, ఆయా పదవులకే వన్నెతెచ్చిన ఘనత రోశయ్య దేనన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రత్యేకించి చీరాలనియో జకవర్గ అభివృద్ధికి రోశయ్య చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను, జి.సాయి, చుండూరి రాంప్రసాద్, సాతులూరి మల్లికార్జున రావు, పూర్ణచంద్ర రావు, కొండు రత్నబాబు అయ్యో ఖాన్ మోహిద్దిన్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివాలయానికి వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు



**పెదకాకాని ( జనస్వరం )** : కార్తీక మాసం సందర్భంగా శివాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు పాలక మండల సభ్యులు తెలియజేశారు. సోమవారము పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు నిర్వహించినారు. అనంతరము శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. వర్షభావము అయినప్పటికి భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ సహాయకమీషనరు యన్. శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, సభ్యులు భక్తులకు దగ్గరుండి పర్యవేక్షించినారు. ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన క్యూ లైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూలైనులు నడిపారు.ఆలయ శానిటేషన్ విషయమై ఎప్పటికప్పుడు ప్రత్యేక శద్ధ్రి వహించారు. తుఫాను ప్రభావము వలన భక్తుల సౌకర్యార్ధము ఉదయం గం.10.00ల నుండే భక్తులకు అన్నప్రసాద వితరణకు ఆలయ అధికారులు, పాలకమండలి ఛైర్మన్, ధర్మకర్తల సభ్యులు గం.10.00 నుండి మధ్యాహ్నం గం.2.00 వరకు భక్తులకు అన్నప్రసాద వితరణ దగ్గర ఉండి జరిపించియున్నారు. ఆలయ ప్రాంగణములో అధిక సంఖ్యలో భక్తులు పొంగళ్ళును శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు. పోలీసు, ఫైర్, వైద్యశాఖ, పంచాయితీ శాఖ వారు సహాయ సహాకారములు అందించినారు. పెదకాకాని పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసరు సురేష్ బాబు శాంతి భద్రతలను స్వయముగా పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. సోమవారము వివిధ సేవా రుసుముల ద్వారా రూ.6,50,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ సహాయకమీషనరు శ్రీ యన్. శ్రీనివాసరెడ్డి తెలిపారు.

Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211 REGD NO : APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.